

# కర్నూలు । నంద్యాల వార్త



11 ఫిబ్రవరి 2023 | శనివారం | పేజీలు 4


# రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**

**ఆలూరు రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రానున్న 2024ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పండని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మణేకుర్తి,ఏ గోనెహాల్ గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ, అనైతిక పాలనకు వ్యతిరేకంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందేనన్నారు. అందులో భాగంగా ఆలూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో తెదేపా నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటిస్తూ జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలన విధానాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. మూడున్నరేళ్ల వైకాపా ప్రభుత్వంలో చేసిన వైఫల్యాలను ఎండగడుతూ గ్రామాల్లో పర్యటిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల కోసం తెదేపా నాయకులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్,బిసి సెల్ నాయకులు మణేకుర్తి రాజశేఖర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# రెవిన్యూ అంశాల్లో నిర్దేశించిన.. లక్ష్యాలను చేధించండి

**: జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్**

**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ప్యూరిఫికేషన్ అఫ్ ల్యాండ్ రికార్డ్స్ కింద స్వీకరించిన ధరఖాస్తులను నిర్ణిత కాలవ్యవదిలోగ పరిష్కరించేందుకు ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. అన్నిమండలాల తాహశీల్దార్లను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో జేసి నిశాంతితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పిఓఎల్ఆర్ రీసర్వే పెండింగ్‌లో వున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి. టాప్-4, టాప్-10లో ఉన్న సర్వేసులు, జాయింట్ ఖాతా సవరణలు, ఇళ్ళ పట్టాలకు సంబంధించిన భూములు రెవిన్యూ అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు అందజేయాలన్నారు.స్పందన అర్జీలకు సాంకేతిక సమస్యలుంటే టెక్నికల్ స్టాప్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. జేసి నిశాంతి మాట్లాడుతూ నిర్ణిత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన సమస్యలపై పెండింగ్‌లో వున్న మండలాల వారికి తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారులు, ఇళ్ళ పట్టాలకు అవసరమైన భూములు, పర్యాటక ప్రదేశాలు, పరిశ్రమలకు అవసరమైన పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు తహశీల్దార్లు, రెవిన్యూ సర్వేయర్లు ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని అదేశించారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి కంటెంట్ రాకుండా కౌంటర్ ఫైల్ చేయాలని జేసి తహశీల్దార్లను అదేశించారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, దాసు, అన్నిమండలాల తహశీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు సీన్ కర్నూలులో.. రిపీట్ కానుందా..!?

కర్నూలు జిల్లా వైసిపిలో నెల్లూరు సీన్ రిపీట్ అయ్యేటట్లు ఉంది. నెల్లూరులో మొదట ఆనం రాంనారాయణరెడ్డి,తర్వాత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి జగన్‌పై తిరుగుబాటు బావుట ఎగురవేశారు. వారు తిరుగుబాటుకు కారణాలు ఏమి చెబుతున్నా నెల్లూరు వైసిపిలో మాత్రం నిప్పురాజేశారు. ఇప్పుడు కర్నూలులో సేం సీన్ రిపీట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో వైసిపిలో ఉన్న వర్గ విభేధాలు,గ్రూపు రాజకీయాలను గమనిస్తే విధితమవుతుంది.

**కర్నూలు బ్యూరో, ప్రభాతవార్త :**





కార్మిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలూరు నియోజకవర్గం నుండి అసమ్మతి సెగ ఒక్కొక్కటిగా మొదలుపెడితే..! రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు తన సొంత సామాజిక వర్గానికి చెందిన చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి ఆలూరు నియోజకవర్గంలో సమాంతర రాజకీయం నడుపుతూ పోటీగా మారాడు. విరుపాక్షి సపరేట్ రాజకీయాలపై విసుగెత్తిన మంత్రి సోదరులు విరుపాక్షిని టార్గెట్ చేస్తూ బాహాటంగానే విరుచుకుపడుతు న్నారు. మంత్రి ఇలాకాలో నిప్పు రాజేసిన రాజకీయ పంచాయతీ ప్రభుత్వ సలహాదారు సజ్జల జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగిన అది నీవురుగప్పిన నిప్పు కాదని మాత్రం చెప్పలేము. ఈ నియోజకవర్గంలో మంత్రి,జడ్‌పిటిసిల మధ్య అసమ్మతి సెగ తారాస్థాయిలో నడుస్తుంది. ఇక రెండోదిగా పత్తికొండ నియోజకవర్గానికి సంబంధించి సిట్టింగ్ ఎమ్మెల్యేకు కాకుండ గోరంట్ల మాధవ్‌కు సామాజిక వర్గాల సమీకరణలో భాగంగా సీటు కేటాయిస్తారనే ప్రచారం జోరుగా నడుస్తుంది. మాధవ్ కూడా పత్తికొండ నియోజకవర్గానికి తరచూ వచ్చిపోతూ తమ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులతో కలిసి సమీక్షించుకోవడం చూస్తుంటే సీటు కేటాయిస్తారనడానికి మరింత బలం చేకూరుస్తున్నాయి. వైసిపిలో కొందరు ఇలా సామాజిక వర్గాలుగా విడిపోయి విభేదాలను కొనసాగిస్తున్నారు. మూడో ముచ్చటగా ఎమ్మిగనూరు నియోజక వర్గాన్ని పరిశీలిస్తే సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనని ఇప్పటికే ప్రకటించడంతో ఆ సీటుపై మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చూపు పడింది. ఎలాగైనా తన కుమారుడు ధరణిరెడ్డికి ఆ సీటు దక్కించుకుని తనయుడిని ఎమ్మెల్యేగా చూసుకోవాలని తాపత్రయం పడుతున్నట్లు కనిపిస్తుంది. తన మనసు లో మాటను అధిష్టానంకు తెలియజేసి సీటు కోరడం కూడా జరిగి పోయింది. అయితే చెన్నకేశవరెడ్డి తాను పోటీ చేయకపోతే తన కొడుకు జగన్‌కు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని సిఎంను కోరుకు న్నారు. దీంతో ఎవరికి వారు బలప్రదర్శన కోసం బాలనాగిరెడ్డి, చెన్నకేశ వరెడ్డిలు ఎమ్మిగనూరులో తమ కొడుకుల ఫ్లెక్సీలు, కటౌట్లతో పోటీపడుతున్నారు.

• వివరాలు 2లో

• కర్నూలులో నివురుగప్పిన నిప్పులా వైసిపి రాజకీయాలు






# గాడి తప్పుతున్న.. ఐసిడిఎస్..!

- అందని ద్రాక్షగా పౌష్టికాహారం
- అంగన్‌వాడీ కేంద్రాలపై కరువైన పర్యవేక్షణ
- ఇష్టారాజ్యంగా కేంద్రాల నిర్వహణ
- కొన్ని కేంద్రాల్లో ఆయాలే దిక్కు
- విధులు ఒకచోట, నివాసం మరోచోట..!
- బ్లాక్ మార్కెట్‌కు పౌష్టికాహారం..?

2లో

**ఎమ్మిగనూరు , ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** దారిద్ర్య రేఖకు దిగువనున్న నిరు పేదలకు పౌష్టికాహారాన్ని అందించి వారిని ఆరోగ ్యంగా వుంచాలనే సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ వ్యవస్థను ప్రవేశపెట్టాయి. అయితే క్షేత్రస్థాయిలో కేంద్రాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కింది స్థాయి ఉద్యోగులు, సిబ్బంది ఇష్టారా జ్యంగా విధులు నిర్వర్తిస్తు న్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో సక్రమంగా పౌష్టికాహారం అందడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గర్భవతులకు బియ్యంతో పాటు నూనే, గుడ్లు, పాలు, వేరుశనగ చెక్కీలు తదితర పౌష్టికాహారం అందించాల్సి ఉంది. అయితే కొన్ని కోటాల్లో కోత విధించి వారి పొట్టలు కొడుతున్నట్లు సమా చారం. అంతేకాకుండా కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వివిధ కాలనీల నుంచి వినిపిస్తున్నాయి. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో దాదాపు వందల సంఖ్యలో అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా పేదలకు అందే పౌష్టికాహరం సక్రమంగా అందడంలేదని, నాసిరకమైన కోడుగుడ్లు, పాలు, బాలామృతం, ఇతర వస్తువులు వారికి అందడంలేదని పలువురు బాధితులు వాపోతున్నారు. పేదల్లో పౌష్టికాహరం లోపంతో అనారోగ్యానికి గురికాకుండా ప్రతి నెలా రెండు మార్లు గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు,చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి. అయితే ఇందుకు భిన్నంగా కార్యకర్తలు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ విధులను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వివిధ కాలనీ గర్భిణీలు తెలుపుతున్నారు. ముఖ్య ంగా గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు టేక్‌హోం రేషన్ ను సక్రమంగా వారి ఇళ్లకు ఇచ్చి పంపాల్సి ఉంది. అలా కాకుండా చాలా మది వారి నోళ్లను కొట్టి..

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్టభద్రత..

**- బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం : జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాల్లో భాగంగా ముందస్తు చర్యగా గట్టి భద్రత చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రకవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2400 మంది సిబ ్బందితో భద్రత ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. అడిషనల్ ఎస్పీ, 13 మంది డిఎస్పీలు, 52 మంది సిఐలు, 120 మంది ఎస్ఐలు, 954 మంది ఎఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, 106 మంది మహిళా పోలీసులు, ఎఎస్ఐలు, హోంగార్డులు, 100 మంది స్పెషల్‌పార్టీ బృందాలు, డాగ్‌స్క్వాడ్, మఫ్టీపోలీసులు బందోబస్తు నిర్వహిస్తాయన్నారు. శ్రీశైలం వెళ్లె భక్తులకు, వాహనదారులకు హెచ్చరికలు, సూచనలు జారీచేశారు. శ్రీశైల మహాశివరాత్రి భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకొని శనివారం, ఆదివారం, సోమవారం రద్దీ ఎక్కువగా ఉంటుంది. శ్రీశైలం వెళ్లె భక్తులు, వాహనదారులు తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి శైవక్షేత్రానికి వస్తారని తెలిపారు. ఫోర్‌వీలర్స్ వాహనంతో పాటు తప్పని సరిగా డ్రైవింగ్‌పై అనుభవం గల డ్రైవర్లను వెంటతీసుకొని ప్రయాణం చేయాలని స్పష్టం చేశారు. అనుభవం లేని డ్రైవర్లతో ప్రమాదాలు జరిగే సూచనలు ఉంటాయన్నారు. వాహనాల క్లచ్‌ప్లేట్లు పోయి ప్రయాణం మధ్యలోనే అగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఓవర్‌లోడ్ వాహనాలు అనుమతించబడవని సూచించారు. ఘాట్‌రోడ్డులో ఓవర్‌టేక్ చేయరాదు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు వాహనాలను డ్రైవింగ్ చేయాలని తెలిపారు మోటార్‌సైకిల్‌పై వెళ్లె వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపరాదని తెలిపారు. భక్తులకు సౌకర్యం కలిగించేలా సూచించిన పార్కింగ్‌లోనే వాహనాలు నిలపాలి. సాక్షిగణపతి వద్ద వాహనాలు నిలుపుకొని దర్శనాలు చేయడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యే సూచనలున్నాయన్నారు. పాతాళ గంగ వద్ద దర్శనానికి వెళ్లె భక్తులు వాహనాలతోనే వెళ్లరాదని కాలిబాటతో నడుచుకుంటూ అలాగే దేవస్థానానికి వెళ్లవచ్చని తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉన్నచో పోలీస్ సిబ్బంది సత్వరమే స్పందించాలని అదేశించారు. పాతాళగంగ ఘాట్‌ల వద్ద గజ ఈతగాళ్లను నియమించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాహనాలు బస్టాండ్ సమీపంలో తెలంగాణ, కర్నాటకకు చెందిన వాహనాలు మేకల బండ వెనుక పార్కింగ్ ప్లేసు పెట్టామని తెలిపారు. కార్లకు టెంపుల్ వెనుకభాగంలో ఓల్డ్ హెలిప్యాడ్, నిత్యాన్నదానం పక్కన కమ్మసత్రం వెనుక పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. నియమించిన నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పోలీసుల చర్యలపై విస్తుపోతున్న వ్యాపార సంస్థల నిర్వాహకులు

- ఎక్కడా .. లేని రూల్స్ కోడుమూరులోనే అమలవుతున్నాయి...
- రాత్రి 9.00 గంటలు దాటితే వ్యాపారాలు, బంద్ పాటించాల్సిందే..!
- ఈ రూల్స్‌లో .. వైన్ షాపుకు మాత్రమే సడలింపు
- కరోనా.. లేదు...పికెటింగ్ లేదు.. మరెందికీ షరతులూ...?

2లో




**కోడుమూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా..లేని రూల్స్ కోడుమూరు లోనే అమలవుతున్నాయని పట్టణంలోని పెద్ద వ్యాపార సంస్థల నుంచి రోడ్లపై పెట్టుకుంటున్న చిరు వ్యాపారుల వరకు, అంతే గాక చిన్న పాటి టీ కొట్టు నుంచి పెద్ద స్థాయి హోటల్స్ వరకు, అంతే గాక డాబా హోటల్స్ నిర్వాహకుల సైతం పోలీసుల చర్యలపై విస్తుపోతున్నారు. గత మూడు నెలల నుంచి కోడుమూరు పట్టణంలో రాత్రి 9.00 గంటలకే పట్టణ బంద్ కావాల్సిందే. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ సైరన్ మ్రోగుకుంటూ ప్రధాన రహదారుల్లోకి వచ్చే లోపే అన్ని మూతపడాల్సిందే. ఈ రకంగా పట్టణంలో పాటిస్తున్న పోలీసు రూల్స్‌పై ఎవరైన కాదు.. కూడదంటే పోలీసుల లాఠీకి పని పెడతారు. దీంతో వ్యాపారుల సంస్థల నిర్వాహకులు పోలీసుల ఆంక్షలకు బెదిరిపోతున్నారు. పోలీసుల చర్యల వల్ల తామంతా తీవ్రంగా నష్ట పోతున్నామని వ్యాపార వర్గాలు ఆరోపిస్తున్నాయి. వీరితో పాటు రాత్రి పూట నడుపుకునే డాబా హోటల్స్ వారి పరిస్థితులు మరింత దయనీయంగా మారాయని పలువురు డాబా నిర్వాహకుల గోడును వినిపిస్తున్నారు. రాత్రి 9.00 గంటలు దాటితే బయటి వూరి నుంచి కానీ, ఇదే వూరిలో ఎవరికైన తినడానికి తిండి కావాలంటే భోజనం కానీ, టిఫిన్స్ కానీ దొరకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పోలీసుల షరుతులతో స్థానిక ప్రజలతో పాటు బయటి వూర్ల నుంచి ఇక్కడ కొంత సేపు స్టేపు చేయాలన్నా వారికి ఏది దొరకకపోవడంతో వారి అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఇది ఇలా ఉండగా కోడుమూరు పట్టణంలో వ్యాపారాలను నిర్వహించే వారి షాపుల అద్దెలు..

# జగనన్న ప్రభుత్వం జనం ప్రభుత్వం..!

- అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు
- ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేసిన ప్రభుత్వం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అవుకు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చల్లా కాంప్లెక్స్ అవరణలో శుక్రవారం గృహసారథుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సారథులుగా ప్రతిఇంటికి వెళ్లి గృహ సారథులు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని ఆయన తెలియజేశారు. వైయస్ఆర్ ప్రభుత్వం నాలుగు సంవత ్సరాల కాలంలో ప్రజలు ఎంత లబ్ధిపొందారే సవివరంగా తెలియజేస్తు ప్రతిఇంటికి మా నమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్కర్‌ను అతికించాలని ఆయన తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచతప్పకుండా ఎన్నికల మ్యానిఫెస్టోను అమలుచేసిన దేశంలోనే ఏకైక రాజకీయ నాయకుడు ఏవరన్నా ఉన్నారంటే ఆది మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఈసందర ్భంగా గుర్తుచేశారు. కరోనా కష్టకాలంలో యావత్ ప్రపంచం ఆర్థికమాద్యంతో సతమతమవుతుంటే ఎంతోమంది కరోనా వ్యాధితో ప్రాణాలు అర్పించి రోడ్డు పడిన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు వైద్యం అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అలాగే మైనింగ్ లీజు దారులకు అండగా ఉండి పార్టీలకతీతంగా రాయల్టీని అందించడం జరిగిందని తెలిపారు. అలాగే నాడు నేడు పథకం ద్వారా విద్య, వైద్యరంగాల్లో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మనుష్యులకే కాకుండా పశువులకు సైతం వైద్యాన్ని అందించడానికి 1962 నంబరుతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు గృహసారథులే తీసుకెళ్లాలని ఆ బాధ్యత గృహసారథులదే అన్నారు. అలాగే జిల్లా వైసీపీ పార్టీ కన్వీనర్ మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పేదవాడికి అండగా ఉండాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది కాబట్టి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. అన్నివర్గాల ప్రజలకు సుపరిపాలన అందించడం జరిగిందని ఆయన చెప్పారు.అలాగే అవుకు జడ్పీటిసి చల్లా శ్రీలక్ష్మీ మాట్లాడుతూ కార్యకర్తలు లేనిదే నాయకులందరని కార్యకర్తలు ఎప్పుడు కార్యకర్త_లు ఎప్పుడు పార్టీకోసం పనిచేయాలని 2024 ఎన్నికల్లో మళ్లీ ప్రజలందరు కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె తెలిపారు. అలాగే చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో స్వయంగా ప్రజల కష్టాలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి, చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, చల్లా శ్రీలక్ష్మీ, చల్లా విజయభాస్కర్‌రెడ్డి, చల్లా రఘునాథరెడ్డి, దుగ్గిరాల రవీంధ్రనాథ్‌రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, అవుకు సర్పంచ్ మందా గుర్రమ్మ, మండల సచివాలయ కనీ ్వనర్లు, సర్పంచులు,ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నెల్లూరు సీన్ కర్నూలులో రిపీట్ కానుందా..?

**తరువాయి..** వీరిద్దరూ సీటు కోసం గొడవపడుతుంటే ఎమ్మిగనూరులో తమ సామాజికవర్గం ఎక్కువ ఉందని,కాబట్టి ఎమ్మిగనూరు సీటు తనకు కేటాయించాలని మాజీ ఎంపి బుట్టారేణుక అడుగుతున్నారు. అలాగే అమ్మమ్మగారి ఊరు ..పత్తికొండ అయినా ఒకే అంటున్నారు. బుట్టారేణుక,ఇక కోడుమూరు, నందికోట్కూరులు ఎస్‌సి రిజర్వుడు నియోజకవర్గాలు. ఈ నియోజకవర్గాలు ఎస్‌సి సీట్లు అయినా పెత్తనం మాత్రం రెడ్లకు ఇచ్చి ఎమ్మెల్యేలను డమ్మీ చేశారు. దీంతో నియోజకవర్గ ఇంచార్జ్‌లకు,ఎమ్మెల్యేలకు పొసగక పొగమంచు కమ్ముకున్నట్లు ఉంది. ఈ నియోజకవర్గాలలో ఎవరికి వారే యమునాతీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కోడుమూరు నియోజకవర్గంలో విభేదాలు రచ్చకెక్కాయి. నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల హర్ష ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా విందు సమావేశాన్ని ఏర్పాటు చేయించి సిట్టింగ్‌కు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సీటులేదనే సంకేతాలను పంపించారు. కోడుమూరు సీటును ఆశిస్తున్న అధికార పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్న టివి చానల్ రిపోర్టర్‌తో ఈ విందు రాజకీయం నడిపారు. కత్తి,నెత్తి రెండూ రిపోర్టర్‌వే అయినా ఆ విందుతో ఎమ్మెల్యేకు తన బల నిరూపణ ఏంటో చూపించాడు. ఆ రిపోర్టర్‌కు కోట్ల హర్ష టికెట్ ఇప్పిస్తాడో..లేదో..అనే విషయం దేవుడికెరక..కానీ రిపోర్టర్ ఇచ్చిన విందును కోట్ల హర్ష బాగా ఉపయోగించుకున్నారు. కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్ మాత్రం ఎవరు కుట్రలు,ఎన్ని అడ్డంకులు సృష్టించినా కోడుమూరు టికెట్ తనకేనని,పోటీ చేసేది తానే భారీ మెజార్టీతో గెలిచేది తానేనని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ఇక అసంతృప్తితో రగిలిపోతున్న నంద్యాల,శ్రీశైలం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పచ్చపార్టీలోకి వెళతారని ప్రచారం జరుగుతోంది. పసుపు పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారని ఆ పార్టీకే చెందిన మాజీ మంత్రి భూమా అఖీలప్రియ కూడా ఇటీవల కుండబద్దలు కొట్టారు. ఆమె చేసిన ప్రకటనను ఇద్దరు ఎమ్మెల్యేలు ఖండించలేదు కూడా. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాలలో ఒకటి తనకు ఇవ్వాలని జగన్‌ను ముందు నుండి కోరుతూ వస్తున్నారు. ఆ నియోజకవర్గాలలో ఎవరికి ఎలాంటి పరిణామం ఎదురుకానుందో తెలియక సిట్టింగ్ ఎమ్మెల్యేలు లోలోన మదనపడుతున్నారు. కర్నూలులో సిట్టింగ్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్,మాజీ ఎమ్మెల్యే మధ్య విభేదాలు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఉన్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ఈ సీటు కోసం ఒక ఐఏఎస్ అధికారి కూడా పోటీ పడుతున్నట్లు అధిష్టానం కూడా అతడి అభ్యర్థిత్వం వైపు మొగ్గు చూపుతున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ఇవే కాదు కర్నూలు కార్పొరేషన్ పరిధిలో దాదాపు పాతిక మంది కార్పొరేటర్లు మేయర్ బివై రామయ్యకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. కార్పొరేటర్లుగా ఏ పనీ జరగడం లేదని, పనులు జరగనప్పుడు,మాట చెల్లుబాటు కానప్పుడు ఎందుకు కార్పొరేటర్ పదవని వారు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఇలా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకుల మధ్య ఉన్న విభేదాలు,కార్యకర్తలలో పెరిగిపోతున్న అసహనం ఎప్పుడు ఎలా బద్దలవుతుందో వెయిట్ అండ్ సీ..!!

## గాడి తప్పుతున్న.. ఐసిడిఎస్..!

**తరువాయి..** కాజేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఐసిడిఎస్ అధికారిణి కూడ విధులకు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో ఈ అధికారిణి నిర్లక్ష్యాన్ని అసరాగా చేసుకొని సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైందనే విమర్శలు ఉన్నాయి.

**– విధులు ఒకచోట, నివాసం మరోచోట..!**

అంగన్వాడీ కేంద్రాలను ఉన్నతాధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి అక్కడ లోపాలను ఎక్కడికక్కడే పరిష్కరించాల్సి వుంది. అలా కాకుండా సుమారు వందలాధి అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్ వైజర్లు చాలా మంది కేంద్రంలోనే అతుక్కుపోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా సూపర్‌వైజర్లు కేంద్రం నుంచే ఫోన్ల ద్వారా సంప్రదింపులు జరుపుతున్నారే తప్ప వారు అంగన్వాడీ కే ంద్రాలకు వెళ్లి తనిఖీలు చేపట్టిన దాఖలాలు కనపడటం లేదని గర్భిణీలు ఆరోపిస్తున్నారు. దీంతో ఆయా ఆంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని చెప్పవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే కార్యకర్తలు సక్రమంగా విధులకు హాజరుకావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయ. చాలా కేంద్రాల్లో పరిపాలన గాడి తప్పిందనే విమర్శలు ఉన్నాయి. సమయానికి కేంద్రాలకు వచ్చి వారు పౌష్టికాహారం సక్రమంగా అందించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. సూపర్‌వైజర్లు స్థానికంగా నివాసం లేకుండా చుట్టపుచూపుగా ఇక్కడికి వచ్చి వెళ్లుంటారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో కింది స్థాయి సిబ్బంది ఆడిందే ఆట..పాడిందే పాట చందంగా తయారైంది. రాజకీయ పలుకుబడితె పోస్టింగులు పొంది క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలు గురించి పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. ఎమ్మిగనూరు విడిచి వెళ్లకుండా అటు, ఇటు బదిలీలతో కాలం గడిపేస్తున్నారు. ఇలా కొంతమంది ఏళ్ల తరబడి ఇక్కడే పాతుకుపోయారు.

**– కొన్ని కేంద్రాల్లో ఆయాలే దిక్కు..!**

అంగన్‌వాడీ కేంద్రాల్లో కొంతమంది కార్యకర్తలు విధులకు దుమ్మా కొట్టడంతో అక్కడ ఆయాలే దర్శనమిస్తున్నారు. కేంద్రంలో అన్నీ తామై వ్యవహరించడంతో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. అంగన్‌వాడీ టీచర్లు తమ కేంద్రాలకు వెళ్లకుండా తమ సొంత వ్యాపకాల్లో మునిగి తేలుతున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. దీంతో పిల్లలు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు సక్రమంగా పౌష్టికారమైన పాలు, గుడ్లు, బాలమృతం సక్రమంగా అందడం లేదని వారు గగ్గోలు పెడుతున్నారు. అదేవిధంగా కార్యకర్తలు విధులకు దుమ్మా కొట్టి ఆయాలకే కేంద్రాలను వదిలివేయడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. కొంతమంది ఆయాలు అయితే కార్యకర్తలు విధులకు దుమ్మా కొడితే నేరుగా పాత్రికేయులకు ఫోటోలు పంపి సమాచారం ఇవ్వడం జరుగుతుంది. కొంతమంది కార్యర్తలు విధులకు దుమ్మా కొట్టినా చూసిచూడనట్లు ఉండాల్సిందే..లేదంటే ఆయాల వేతనం నిలిపివేసి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం. దీంతో దిక్కుతోచక కార్యకర్తలు చెప్పినట్లు వినాల్సి వస్తుందని కొంతమంది ఆయాలే తెలుపుతున్నారు.

**–బ్లాక్ మార్కెట్‌కు పౌష్టికాహారం..?**

నిరుపేదలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి బియ్యం,నూనె, పాలు, గుడ్లు , బాలామృతం, వేరుశనగ చెక్కీ తదితర నిత్యావసర వస్తువులు అందిస్తున్నాయి. అయితే క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి ఇవ్వకుండా మొత్తం సరుకులన్నీ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారన్న అపవాదులు కూడ వారిలో వెంటాడుతున్నాయి. గత కొన్ని నెలలు క్రితం ఎమ్మిగనూరు ప్రధాన రహదారిలో ఉన్న ఓ హోటల్ నందు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫర చేసిన కోడి గుడ్లు దర్శనమివ్వడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేయడం జరిగింది భోజన ప్రియులు. ప్రభుత్వం ముద్రించిన ముద్ర కోడి గుడ్లపై ఉండటంతో భోజన ప్రియులు ఆ కోడిగుడ్లను ఫోటోలు, విడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాలు గాడి తప్పుతున్నాయి అనడానికి హోటల్ నందు దర్శనమిచ్చిన కోడిగుడ్లే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు అంటున్నారు ప్రజలు. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన కొందరు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గాడి తప్పుతున్న అంగన్‌వాడీ కేంద్రాలపై చర్యలు తీసుకొని సక్రమంగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకొవాలని గర్భిణీలు కోరుతున్నారు.

## పోలీసుల చర్యలపై విస్తుపోతున్న వ్యాపార సంస్థల నిర్వాహకులు

**తరువాయి..** ఎక్కడా లేని విధంగా ఇక్కడే ఉన్నాయి. ప్రతి నెల వేలకు వేలు అద్దెలు చెల్లించేందుకు వ్యాపారస్థులు అంతా ఉదయం నుంచి రాత్రి వరకు వ్యాపారాలు సాగించినా వారి అద్దెలు కట్టలేని పరిస్థితులు ఉన్నాయని పట్టణంలోని పలు వ్యాపార సంస్థల ప్రతినిధులు వాపోతున్నారు. గత రెండేళ్ల కింద కరోన వ్యాధి మహమ్మారితో తామంతా ఎంతో నష్ట పోయామని, ఆ నష్టంతో ఇంత వ రకు తామెవ్వరమూ బయట పడలేదని, ఇలాంటి పరిస్థితులలో మళ్లీ ఇక్కడి పోలీసులు వ్యాపార సంస్థలపై ఆంక్షలు విధించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి షరతులు విధించాలంటే పట్టణంలో ఏదైన అవాంఛనీయ సంఘటనలు,నేర పూరితమైన సంఘటనలు జరిగిన సందర్భంలో పోలీసులు పికెటింగ్, 144 సెక్షన్లు అమలు చేస్తారు. కానీ అలాంటి సంఘటనలు ఇక్కడ లేవు.. మరెందుకు రాత్రి పూట కర్ఫ్యూ విధిస్తున్నారో అనే విషయంపై స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయి

**– ఏఓ వెంకట్రాముడు**

**పత్తికొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారి వెంకట్రాముడు అన్నారు. పట్టణంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మొదటి శుక్రవారం గ్రామంలో మరియు ప్రతి రెండో శుక్రవారం మండలంలో ఉన్న సమస్యలు తెలుసుకుని జిల్లా అధికారులకు నివేదికను పంపడం జరుగుతుందన్నారు. పంటనమోదు చేసుకున్న ప్రతిరైతు పంటకు సంబంధించి ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్‌భాషా,లక్ష్మీచైతన్య,మండల వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గాంధీరెడ్డి,రంగనాయక,రైతులు పాల్గొన్నారు.

## నేడు పెండేకల్ ఆర్‌ఎస్‌కు హైకోర్టు జడ్జి జస్టిస్ గంగారావు రాక

**తుగ్గలి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో నేడు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన గోల్డెన్ జూబ్లీ కార్యక్రమానికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి,హైకోర్టు జడ్జి జస్టిస్ గంగారావు వస్తున్నారని ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి,స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెండేకల్ కారం భాస్కర్‌రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి,సెక్రటరీ రాంకొండ సుధాకర్ రెడ్డి,రాంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక్కసారిగా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తామందరం కలిసి చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఏదోవిధంగా తమవంతు సహాయం అందిస్తామన్నారు.

## రాజేశ్వరి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**ఆస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అట్టెకల్ గ్రామంలో కురువ రాజేశ్వరి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మాదాసి-మాదారి కురువ రాష్ట్ర గౌరవ మాజీ అధ్యక్షుడు మోహన్‌ప్రసాద్,తాలుక కన్వినర్ కొడికె రాజులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాదాసి-మాదారి కురువ ఆధ్వర్యంలో అట్టెకల్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురువ రాజేశ్వరిని బోయ శ్రీరాములు,బోయ శీను అనే వ్యక్తులు ఆమె పొలం నుండి వస్తుండగా నానా బూతులు తిడుతూ అవమానపరిచినందుకు మనస్థాపానికి గురై పురుగుల మందు తాగడంతో స్పృహతప్పి పడిపోయిందన్నారు. వారి బంధువులు కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారని అక్కడ చికిత్స పొందుతూ మరణించిందన్నారు. ఆమె మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు.

## ఏపీలో తేదేపాతోనే అభివృద్ధి సాధ్యం

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ తోనే ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి సాధ్యమని గోస్పాడు మండల తేదేపా నాయకులు పేర్కొన్నారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు గోస్పాడు మండలంలో ఇదేం ఖర్మ కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. కేవలం బటన్‌నొక్కుడు కార్యక్రమాలకే ముఖ్యమంత్రి పరిమితమయ్యారని లబ్దిదారుల ఖాతాల్లో మొత్తాలు జమకావడం లేదన్నారు. ఇప్పటికైనా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి రా ష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ప్రజలనుకోరారు. ఈకార్యక్రమంలో గోస్పాడు మండల కనీ ్వనర్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామనాయకులు విశ్వనాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పెద్ద వుశేన్, శ్రీనివాసులు, రాజు, వెంకటయ్య, చిన్నవుశేన్, బాలన్న, కేశవతోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలుంటే తన దృష్టికి తీసుకురండి

**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తన్న పారిశుద్ధ్య కార్మికులు ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే న్యాయం చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని సఫాయి కమిషన్ సభ్యులు బైకాటి ప్రహ్లాద్ తెలిపారు. శుక్రవారం నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కమిషన్ సభ్యులు బైకాటి ప్రహ్లాద్ ప్రభుత్వాసుపత్రిలోని పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం నిర్వహించారు. నంద్యాల జిల్లాగా ఏర్పడిన తరువాత తొలిసారిగా ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ప్రహ్లాదుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వరప్రసాద్‌రావు స్వాగతం పలికారు. ఈసందర్భంగా చైతన్యజ్యోతి వెల్ఫేర్‌సొసైటి సభ్యులు కార్మికుల సమస్యలను ప్రహ్లాద్ దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో చైతన్యజ్యోతి వెల్ఫేర్ సూపర్‌వైజర్లు నరసింహులు, సురేష్, సల్మాబేగం, మధు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ముస్లీం, మైనార్టీల సంక్షేమమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ ధ్యేయం

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** ముస్లీం, మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ నియాజ్‌అహ్మద్, మార్కెట్‌యార్డు చైర్మన్ మాబాషా అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీకి కోవర్టుగా పనిచేస్తున్న ముస్లీం, మైనార్టీ హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసీపీ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నరు. ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక విలువలు ఆయనకు లేవని ఆరోపించారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నాలుగు శాతం రిజర్వేషన్‌లను ముస్లీం, మైనార్టీలకు కల్పించాడన్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సీఎం ఎవైఎస్ జగన్‌మోమన్‌రెడ్డినడుస్తూ ముస్లీం, మైనార్టీల అభివృద్ధి కోసం మరో అడుగు ముందుకేశారని చెప్పారు. నేడు ముస్లీంలకు డిప్యూటీ సీఎం, మేయర్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వక్ఫ్‌బోర్డు చైర్మన్‌లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్‌లు లాంటి అనేక పదవులు కల్పించడం జరిగిందన్నారు. ముస్లీంలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధివైపు తీసుకెళ్లాలన్నదే సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారన్ననరు. రాజకీయ పదవులను ముస్లీంలకు ఇస్తూ పెద్దపీట వేశారన్నారు. అయితే నేడు సాంకేతిక లోపాలను సరిదిద్దుతూ పదో తరగతి చదివిన ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయడం జరుగుతుందన్నారు. సీఎంపై ఈర్ష్యతోనే కొందరు బురదజల్లే పని పెట్టుకున్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడు నంద్యాలలో మైనార్టీలు, నిరుద్యోగులు ఉద్యోగాలు కల్పించాలని ఫ్లకార్డులతో నిరసనలు చేస్తే అరెస్టులు చేయించాడన్నారు. ప్రజలకు నిజానిజాలు అన్నీ తెలుసునని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు బి.దేవా, స్టేట్ డైరెక్టర్ మటన్ మస్తాన్, అహ్మద్‌బాషా, ఆర్టీసీ రహమాన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

**గడివేముల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లను శుక్రవారంనాడు పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటసుబ్బయ్యలు పరిశీలించారు. అనంతరం సీఐ, ఎస్ఐలు దుర్గాసమేత భోగేశ్వరస్వామికి ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తలు సురేంద్రనాథ్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డిలు, ఆలయ సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## నులిపురుగులు అంటు వ్యాదిలా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తాయి

**కోవెలకుంట్ల,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** నులిపురుగులు అంటు వ్యాదిలా ఒకరి నుండి మరొకరికి అంటు వ్యాదిలా వ్యాపిస్తాయని బొమ్మదాల ప్రభుత్వం డిగ్రీ కాలేజి ప్రిన్సుపాల్ కేశవరావు చెప్పారు. జాతీయ నులిపురుగుల దినోత్సవమును పురస్కరించకుని స్థానిక ప్రభుత్వం డిగ్రీ కాలేజిలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈసందర్భముగా ఏర్పాటు చేసిన సమావేషములో ప్రిన్సుపాల్ మాట్లాడుతూ నులిపురుగులు ఒకరి నుండి మరొకరికి అంటు వ్యాదిలా వ్యాప్తి చెందుతాయని చెప్పారు. ముఖ్యంగా రోడ్డు పక్క ఏర్పాట్లు చేసే తినుబండారాల వల్ల ఇవి ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని చెప్పారు. పానిపూరి, కల్‌లైట్, గోబి మంచూరి లాంటి వల్ల వ్యాది ప్రబలు తుందని చెప్పారు. ముఖ్యంగా తాగు నీరు. మట్టి వల్ల ఈ నులి పురుగులు అదికముగా వ్యాపిస్తాయని చెప్పారు.

## సాగునీటి కోసం పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలి

**కౌతాళం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** రానున్న రోజుల్లో రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందని, కావునా రాయలసీమ నేతలు అందరూ సాగునీటి కోసం పోరాటం చేయాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కౌతాళం మండలంలోని ఉరుకుంద గ్రామంలో పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో అక్రమ కట్టడం కడుతుంటే స్థానిక రాయలసీమ ప్రాంతం ప్రజాప్రతినిధులు ఏమీ మాట్లాడకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఇకనైనా పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలన్నారు. పోరాడకపోతే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్‌డీఎస్‌కు, వేదావతికి అనేక ప్రాజెక్టులకు వేలాది కోట్లు మంజూరు చేస్తే కనీసం వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లు అయినప్పటికీ పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ఏని, జిల్లా కార్యదర్శి బాపురం శివమోహన్‌రెడ్డి, తెలుగు రైతుజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యదర్శి కొట్రేష్‌గౌడ్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, ఉరుకుంద సర్పంచ్ సురేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, డాక్టర్ రాజానంద్, బీసీ సెల్ రాష్ట్ర సాధికారిక సభ్యులు సిద్ధు, శివప్పగౌడ్, కావలి ఈరప్ప, ఐటీడీపీ ఉపాధ్యక్షులు మంజునాథ్, టీయన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రామచంద్రనాయుడు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వాహనాల వేలం.. ఖజానాకు ఆదాయం ఎంతంటే..?

**గడివేముల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారంనాడు గడివేముల పోలీస్‌స్టేషన్‌లో పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, గడివేముల ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య సమక్షంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా 10 ఆటోలు, ఏడు బైకులకు నిర్వహించిన వేలంలో రూ.3,02,080 మేర ఆదాయం ప్రభుత్వానికి వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాటదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాజిక ఉద్యమనేతల గెలుపుకు కృషి చేయాలి

**కౌతాళం, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** మార్చి నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుల గెలుపునకు కృషి చేస్తున్నట్లు ప్రజాసంఘాల గౌరవాధ్యక్షులు భాస్కర్‌యాదవ్, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శులు ఎం.రాజు, వీరేష్‌లు పేర్కొన్నారు. కౌతాళం మండలంలోని పలు పాఠశాలల్లో కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్యార్థి సంఘం నేతగా సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 28 యేళ్లపాటు పనిచేసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్‌మెంట్‌లకు చెందిన అధ్యాపకుల సమస్యల పరిష్కరంలో ఎనలేని పోరాటాలు చేశారన్నారు. అలాగే పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు సామాజిక స్థాయి నుంచి విద్యార్థి నేతగా ఎదిగి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితం గడిపిన ఉద్యమ నాయకుడని చెప్పారు. 2007లో సామాజిక ఉద్యమాల కోసం తన ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి సామాజిక పోరాటానికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి పోతులనాగరాజు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, ఏఐవైఎఫ్ నాయకులు జీవన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పురుషోత్తం, మల్లికార్జున, తిక్కన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగినంటూ.. వృద్ధురాలి బంగారు చైన్ అపహరణ

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** పట్టణంలోని హవన్నపేటలో కామాక్షి అనే వృద్ధురాలి ఇంటికి వెళ్లి సచివాలయం ఉద్యోగిని అంటూ ఓ మహిళ బంగారు చైను, కమ్మలు దొంగలించే ప్రయత్నం జరిగిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. త్రీటౌన్ సీఐ శ్రీరాములు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓ మహిళ బుర్ఖావేసుకుని సచివాలయం నుంచి వచ్చాను అని వృద్ధురాలితో మాటలు కలిపింది. ఈ పేపర్‌పై సంతకం చేస్తే రూ.10 వేలు వస్తాయని వృద్ధురాలిని నమ్మించి వెంటనే వృద్ధురాలు సంతకం చేస్తుండగా ఆమె కంట్లో కారం కొట్టి చైను, రెండు కమ్మలు ఎత్తుకొని పారిపోయింది. స్థానిక కాలనీ యువకుడు చూసి పట్టుకుంటుండగా వెంటనే ఆమె చైన్, కమ్మలు పడేసి పారిపోయిందని సీఐ చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రజలందరికీ తాగునీటిని అందించడానికి చర్యలు

**ఓర్వకల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** వేసవి కాల్నాన దృష్టిలో ఉంచుకుని మీదివేముల గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా కర్నూలు జిల్లా మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీదివేముల గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ మురళీకృష్ణతో కలిసి పర్యటించారు. గ్రామంలో ఎస్సీ కాలనీ, కురువ గేరి, ఉయ్యాలవాడ రోడ్డులో మరియు కొత్త బిల్డింగులో ప్రజలకు అవసరమైన నాలుగు తాగునీటి ట్యాంకులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మనాభరెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, రమేష్‌నాయుడు, గృహసారథులు, మద్దయ్య, గొల్ల కృష్ణయ్య, బచ్చాల గోపాల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా కొత్తపేట ఉరుసు మహోత్సవం

**దేవనకొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో హజరత్ దివానే మస్తాన్ వలి దర్గా ఉరుసు మహోత్సవం శుక్రవారం దర్గా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు శ్రీనివాసులు దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామస్తులు మేళతాళాలతో దర్గాకు వెళ్లి పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో మండల జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,నాయకులు దివాకర్ నాయుడు,నారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ షేకమ్మ,సచివాలయ కన్వినర్ బాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రం ఏర్పాటు

**– తహశీల్దార్ లక్ష్మీనారాయణ**

**చిప్పగిరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల అయిందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాన్ని మండల కేంద్రమైన చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు మండలంలో 497మంది గ్రాడ్యుయేటర్స్, 13మంది ఉపాధ్యాయులు తమ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేశారన్నారు. చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రాడు యేట్లకు ఒక పోలింగ్ బూత్,టీచర్స్‌కు ఒక పోలింగ్ బూత్‌ను విడివిడిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు తమ యొక్క ఓటును స్వేచ్ఛగా వినియోగించుకొనుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పోలింగ్ జరుగుతుందన్నారు.

## అంబాని, అదానిలకు ఊడిగం చేస్తున్న ప్రధాని మోఢీ

**నంద్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అంబాని, అదానిలకు దేశ ప్రధాని నరేంద్రమోఢీ ఊడిగం చేస్తున్నారని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం చేసి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేస్తు దేశ సంపదను బడా పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతున్న నరేంద్రమోఢీకి వ్యతిరేకంగా, ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న అదాని అస్తులనుజప్తు చేయాలని కోరుతూ సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ శ్రీనివాససెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట నిరసన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దిన్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నిధులవ్వడంలో అలసత్వం వహిస్తుందని ప్రత్యేకహోదా, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజి, పోలవరంకు నిధులు కేటాయిస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. పక్కా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు రూ.5300 కోట్లతో అప్పర్ భద్ర ప్రాజెక్టును నిర్మించేందుకు నిధులు కేటాయించడం దుర్మార్గమని ఈప్రాజెక్టు నిర్మాణంతో రాయలసీమకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సుబ్బరాయుడు, శ్రీనివాసులు, ధనుంజయుడు, మధు, బాష, కరిముల్లా, లక్ష్మీదేవి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖీ గాయత్రిమాత 20వ వార్షికోత్సవం

**ఆస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని శంకరబండ గ్రామ సమీప కొండల్లో వెలసిన శ్రీ పంచముఖీ గాయత్రిమాత 20వ వార్షికోత్సవం మూడురోజుల పాటు ఆలయ నిర్వాహకుల రూపామోహన్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం వేదపండితులు అనిల్‌కుమార్ శర్మ,కేశవ,శ్రీనివాస రావు శర్మలు ఉదయం అమ్మవారి ఆలయంలో గంగిపూజ,గోపూజ,మహాలక్ష్మీ హోమం,మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి వాహనమైన హంస,పాదాలు ప్రతిష్ట నిర్వహించారు. పూర్ణాహుతితో భక్తిశ్రద్ధలతో హోమం నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4గంటలకు భగవద్గీత పారాయణం రాత్రి భజన పోటీలు నిర్వహించారు. ఈ భజన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తారు. విచ్చేసిన భక్తులకు ఎమ్మిగనూరుకు చెందిన విరుపాక్షిగౌడ్,రామాంజనేయులు అన్నదాన వసతి కల్పించారు. అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలు చిరుమాన్‌దొడ్డి,శంకరబండ,హాలిగేర,ఆస్పరి,చొక్కనహళ్లి తదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ్‌రెడ్డి,అడ్వకేట్ మాధవకృష్ణ, ముత్యాలరెడ్డి,శ్రీనివాసరెడ్డి ,గుర్రప్ప,రామలింగడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ఆస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భవాని,ఆలీ మునాస్‌లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుజాత,పిఈటి ఆనంద్‌రావులు తెలిపారు. శుక్రవారం ఆస్పరిలో స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల జనవరిలో కర్నూలులో ఔట్‌డోర్ స్టేడియం నందు నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న భవాని,9వ తరగతి చదువుతున్న ఆలీ మునాస్ విద్యార్థులు ఈ వాలీబాల్ పోటీల్లో అద్భుతంగా ఆడిన ఈ నెల 14నుండి 16వ తేదీ వరకు గుంటూరు జిల్లా నర్సారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని అక్కడ కూడ విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సర్పంచ్ మూలింటి రాధమ్మ,స్కూల్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌లు విద్యార్థులను అభినందించారు.

## కేంద్రబడ్జెట్‌లో ఏపికి జరిగిన అన్యాయంపై మండిపడ్డ సిపిఐ

**హొళగుంద,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** కేంద్రబడ్జెట్‌లో ఏపికి జరిగిన అన్యాయంపై సిపిఐ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో హొళగుందలోని ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా నిరసన తెలిపి ఎస్‌బిఐ మేనేజర్ కృష్ణ ప్రసాద్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెద్దహ్యాట మారప్ప మాట్లాడుతూ కేంద్రబడ్జెట్‌లో ఏపికి తీవ్ర అన్యాయం జరిగిందని భారతదేశంలో ఆర్థిక అక్రమాలకు పాల్పడి దేశ సంపాదన కొల్లగొట్టిన ఆదాని కంపెనీలకు అనుకూలంగా పనిచేస్తున్న కేంద్రప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్దిచెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె రంగన్న,నాయకులు నూర్ భాషా,కృష్ణ,దుర్గ,మస్తాన్,నాగరాజు,శివప్ప, హనుమంతు, ఉలుగప్ప తదితరులున్నారు.

## పేదల సంక్షేమం మరచిన కేంద్రబడ్జెట్

**దేవనకొండ,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నయవంచక పరిపాలన కొనసాగిస్తుందని ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో పేదల సంక్షేమం మరిచిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం నబీరసూల్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్యలు ఆరోపించారు. శుక్రవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా మండల పరిధిలోని నల్లచెలిమిల గ్రామంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ కార్యాలయం పోస్ట్‌ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశానికి సంబంధించిన ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే,ఎల్ఐసి,ఎయిర్‌పోర్టులు,ఉక్కు కార్మాగారాలన్నింటిని కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతూ అంబానీ,ఆదానీలకు సేవ చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ మధ్య హిడెన్ బర్గ్ సంస్థ ఇచ్చిన నివేదిక భారతదేశంలోని డొల్ల కంపెనీల వల్ల దేశానికి జరిగే అన్యాయాలను బయటపెడితే ఆదానిని కాపాడుకునే పనిలో నరేంద్రమోడీ ప్రభుత్వం నిమగ్నమైందని ఆరోపించారు. అదేవిధంగా ఏపికి ప్రత్యేకహోదా,విభజన హామీల అమలుపై బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి చూపుతూ రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి భూపేష్,ఏపి గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,ఏపిరైతుసంఘం పత్తికొండ తాలుక కార్యదర్శి ఎం కారన్న, కాసీం,మండల నాయకులు రంగస్వామి,నెట్టేకల్లు,వెంకటేశ్వర్లు,నాగరాజు, కిష్టన్న,లక్ష్మన్న,జయన్న,నరేష్,రాజశేఖర్,బజారి,నరసింహులు,పెద్ద రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఏపికి అన్యాయం, ఆదాని ఆస్తులు జప్తుచేయాలి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్ ఏపికి తీవ్ర అన్యాయం చేసిన మోడికి పతనం తప్పదని, ఆదాని ఆస్తులు జప్తు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా నాయకులు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం స్తానిక స్టేట్ బ్యాంక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆన మాట్లాడుతు దేశ ఆర్థిక వ్యవస్థలను ప్రధాని మోడి గౌతమ్ ఆదాని, అంబానీలకు కట్టబెడుతు దేశ సంపదను తాకట్టుపెడుతున్నారని, రాష్ట్ర విభజనలో అనేక ఇబ్బందులు పడుతున్న ఏపి ప్రజలకు బడ్జెట్‌లో మట్టికొట్టి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. మోడి లాంటి ప్రధాని ఉంటే భారతదేశం గాడాంధకారంలోకి పోతుందని, పోర్టులు, బొగ్గు,విద్యుత్, సిమెంట్, ఎల్.ఐ.సి. బిఎస్ఎన్ఎల్, బ్యాంక్‌లను తదితర రంగాలన్నింటిని ఆదానికి కట్టబెట్టడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రాముడు, ప్రసాద్,సురేష్,శేఖర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనువాసులు, మహానంది తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని మధర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాల యందు ఫ్రెషర్స్‌డే నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి రామగిడ్డయ్య, డిఎం అండ్ హెచ్‌ఓ కర్నూలు వారు హాజరయ్యారు. కళాశాల యొక్క డైరెక్టరు డా.అదిమూలపు సతీష్, అకడమిక్ డైరెక్టరు డా. స్టెల్లా సతీష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.సురేష్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం



**కొత్తపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** గత సమావేశంలో అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కారించలేదని ప్రజలకు ఏమని సమాధానం చెప్పాలని సభ్యులు మండి పడడంతో మండల సమావేశం వాడి వేడిగా సాగింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం యం.పి.పి.కుసుమలత అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా సభా ప్రారంభంలోనే ఉపాధి హామీ పథకంలో ఎర్రమఠం ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఎనిమిది నెలలుగా విధులు నిర్వహిస్తున్న జీతం రావడంలేదని, దీనిపై ఇంచార్జ్ ఏపిఓకు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడలేదని గ్రామ సర్పంచ్ బాలఎల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గువ్వలగుంట్ల గ్రామంలో ఉపాధి పనులు చేపట్టడం లేదని దీంతో స్తానికులు వలసలు పోతున్నారని, గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించడంలో ఉపాధి సిబ్బంది విఫలమయ్యారని గ్రామ ఎం.పి.టి.సి. ప్రవంతి ఆవేదన వ్యక్తం చేశారు. దుద్యాల గ్రామంలో సచివాలయంలో కనీస వసతులు లేక మహిళా ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ శోభలత అధికారుల దృష్టికి తెచ్చారు. ముసలిమడుగు గ్రామంలో బావిగోడ కూలిపడి పూడికమయంగా మారిందని దీంతో నీటి సమస్య ఏర్పడిందని సర్పంచ్ జమిలాభి, ఎం.పి.టి.సి.ముబీనాబేగం అధికారుల దృష్టికి తెచ్చారు. సర్వసభ్య సమావేశం పూర్తికాక ముందే అధికారులు వెళ్ళడంపై జడ్పీటిసి సభ్యులు సుధాకర్ వారిపై మండిపడ్డారు.

**సమావేశానికి అధికారులు దుమ్మా:** ప్రజా సమస్యలు పరిష్కారించేందుకు జరిగే మండల సమావేశానికి 9 శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు, మొత్తం 22శాఖల అధికారులలో 13 మంది హాజరయ్యారు. అటవిశాఖ, విధ్యుత్‌శాఖ, రవాణా, ఆర్టీసి, ఎక్స్‌సైజ్, మత్స్య శాఖ, ఆర్.అండ్.బి.చిన్ననీటిపారుదలశాఖల వారు హాజరు కాలేదని సభ్యులు తెలిపారు.

## కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న శానటరి ఇన్స్‌పెక్టర్‌ను బదిలి చేయాలి




**నందికొట్కూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శానిటరి ఇన్స్‌పెక్టర్ సునీత కార్మీకులను వేధింపులకు గురి చేస్తున్నదని ఆమెను వెంటనే బదిలి చేయాలని వ్యసా కార్మీక సంఘం జిల్లా నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, సిఐటియు టౌన్ కార్యదర్శి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మీకులతో కలిసి కార్లాయం వద్ద ధర్నా చేసి కమీషనర్ కిషోర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు గత కొన్ని ఏళ్ళుగా కార్మీకులు అధికారులకు సహాకరిస్తూ పని చేస్తూన్నారని, అయితే ప్రస్తుతం ఉన్న శానిటరి ఇన్స్‌పెక్టర్ కార్మీకులను వేధించడమే పనిగా పెట్టుకున్నారని కావున ఆమెపై వెంటనే తగు చర్యలు తీసుకొని బదిలి చేయాలని లేని పక్షంలో కార్మీలతో కలిసి ఆంధోళన కార్యక్రమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.జయ, పరమేష్, నాగేశ్వరరావు, ప్రతాప్, దాసు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఓ



**పగిడ్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్త ముచ్చుమర్రి, కొత్త ఎల్లాల, పడమర వనముల పాడు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి సుభాన్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల ప్రారంభము కాకముందుగానే పాఠశాలలోని గదులను పరిసరాలను పరిశుభ్రంగా వుండే విధంగా వుండాలనీ స్కావేంజర్లను అదేశించారు. అదేవిధంగా అయా పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యక్షించవలసిన బాధ్యత ఎంతైనావుందనీ మండల విద్యాశాఖాధికారి సుభాన్ సూచించారు.

## పోలీస్ సమస్యల పరిష్కరమే లక్ష్యం : జిల్లా ఎస్పీ



**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి, 10, ప్రభాతవార్త :-** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలసు సిబ్బంది మొత్తం 25 మంది స్పౌజ్ చిల్డ్రన్ మెడికల్ సమస్యలు మరియు రిక్వెస్ట్ బదీలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బదికి యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ సురేష్ బాబు స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్ పాల్గొన్నారు.

## శివస్వాములను అభినందించిన హనుమాన్ కళాసమితి

**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇరుముడి తీసుకొని శ్రీశైలం వెళ్లుతున్న శివస్వాములను అభినందించిన హనుమాన్ కళా సమితి అధ్యక్షులు హనుమంతరావు చౌదరి దంపతులు కల్లూరి మండం పందిపాడు గ్రామం వద్ద రెండు కిలోమీటర్ల దూరంలో శివయ్య పూలతోటలో వెలిసిన శివాలయం నందు పూజలు నిర్వహించి పందిపాడు శివస్వాములు ఇరుముడి తీసుకున్నారు. ఈశివాలయం వందల సంవత్సరాల కిందట దేవతలు నడియాడిన స్థలము మునులు తపస్సు చేసిన స్థలము అని ఒక చరిత్ర అటువంటి స్థలంలో నిత్యం పూజలు నిర్వహించుకుంటున్న శివదీక్ష తీసుకున్న స్వాములు శుక్రవారం శ్రీశైలం వెళ్లారు. ఈసందర్భంగా శివదీక్ష తీసుకున్న స్వాములను సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా హనుమంతరావు చౌదరి మాట్లాడుతూ మన జీవన విధానంలో భాగంగా మనకు తెలియకుండానే ఏవైనా తప్పులు దొర్లినప్పుడు మనం ఆ శివదేవున్ని స్మరించుకుంటే పాపాలు తొలగిపో తాయని ప్రతినిత్యం శివనామం జపిస్తే మనం చేసిన తప్పులు పొరపాట్లు పాపాలు ఆ శివదేవుడు మనల్ని మన్నిస్తాడని మన బాంధవ్యాలు మన



ఇరుముడి తీసుకున్న భక్తులను అభినందిస్తున్న దృశ్యం

కుటుంబాలు మన సాంప్రదాయాలు ఉండాలంటే తల్లి తండ్రి పెద్ద, చిన్న గురువు దైవం భక్తి సాంప్రదాయాలతో మనం జీవించాలంటే ప్రతిఒక్కరిని భక్తితో పూజించినప్పుడే మా తోటి మనష్యులను గౌరవించినప్పుడే మనలను ఆ శివదేవుడు కాపాడుతాడన్నారు. కార్యక్రమంలో లక్ష్మీపద్మ, శేఖర్ చౌదరి, శ్రీనాథ్ చౌదరి, మాజీ సర్పంచ్ అయ్యన్న, పందిపాడు ప్రజలు దీక్ష తీసుకున్న భక్తులు పాల్గొన్నారు.

## 20లోపు కుల, ఆదాయ సర్టిఫికెట్లు వెబ్‌సైట్ నందు అప్లోడ్ చేయాలి

### -ఎన్‌ఎంఎస్‌ఎస్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు-డిఇఓ

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** దేశ స్థాయిలో ఈనెల 5వ తేదిన జాతీయ విద్యామంత్రిత్వశాఖ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరయిన విద్యార్థులు ఈనెల 20 లోపు అన్ని సర్టిఫికెట్‌లు వెబ్‌సైట్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు వారి కుల, ఆదాయ, 7వ తరగతి మార్కుల శాతం ధృవీకరణ పత్రాలు, అంగవైకల్యం ఉన్న విద్యార్థులు వైకల్యం ధృవీకరించే పత్రాలు, ప్రభుత్వ పరీక్షల కార్యాలయం విడుదల చేసిన వెబ్‌సైట్ నందు ఉంచడం జరుగుతుంది. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెబ్‌సైట్‌ను గమనించుకోవాలన్నారు. అర్హత సాధించిన విద్యార్థులు ధృవీకరణ పత్రాలు జిల్లా విద్యాశాఖాధికారి అడిగిన వెంటనే



కార్యాలయంలో హాల్‌టిక్కెట్ జిరాక్స్ కాఫీతో సహా అన్ని పత్రాలను గడువులోగ అందజేయాలి. డిఇఓ కార్యాలయం ఇచ్చిన తేదికి సర్టిఫికెట్ల నకలు అందజేయనిచో విద్యార్థుల వివరాలు తుదిజాబిత నుంచి తొలగించబడును, దీనికి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈపరీక్ష జాతీయ విద్యామంత్రిత్వశాఖ న్యూఢిల్లీ ద్వారా నిర్వహించబడుతుంది. స్కీంకు సంబంధించిన అన్ని వివరాలు వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని ఆమె సూచించారు. తుది జాబిత విడుదల అయిన తరువాత ఎట్టి పరిస్థితుల్లో అభ్యర్థనలు (స్పందన, కోర్టు వ్యాజ్యాలు, లోకాయుక్త వ్యాజ్యాలు) గానీ స్వీకరించబడవు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గడువుతేదికి ముందుగా సర్టిఫికట్లు సిద్ధం చేసుకొని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా జిల్లావిద్యాశాఖాధికారి కార్యాలయానికి అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

## పంచగుండిగే బ్రదర్స్ ఆధ్వర్యంలో శ్రీశైలంకు పాదయాత్ర

### :- శంభో శివశంకర నినాదంతో మారుమోగిన ఎస్‌సి కాలనీ



**హొళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఎస్‌సి కాలనీకి చెందిన సుమారు 70మంది భక్తులు పంచగుడిగె బ్రదర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీశైలానికి కాలినడకన(పాదయాత్ర) బయలుదేరారు. దీంతో ఎస్‌సి కాలనీలో హరహర మహాదేవ..శంభో శివశంకర..పార్వతి పరమేశ్వరులకు జై అంటూ నినాదాలతో మారుమోగిపోయింది. పాదయాత్రకు బయలుదేరిన భక్తులకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ స్థానిక ఉలిగమ్మ అవ్వ దేవాలయంలో అన్న సంతర్పణ చేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా శైవక్షేత్రం శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అందులో భాగంగానే ఈ ఏడాది కూడా బయలుదేరి వెళ్లినట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ తెలిపారు. వారంరోజుల పాటు సాగే ఈ పాదయాత్రలో పెద్దలతో పాటు పిల్లలు కూడా పాలుపంచుకుంటున్నారని తెలిపారు. పగలు తక్కువగా, సాయంత్రం, రాత్రివేళల్లో ఎక్కువగా నడక సాగించి శ్రీశైలం చేరుకుంటామని శివభక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచగుండిగే సోదరులు తప్పెట ఈరేష్, సినిమా మంగన్న, శీను, మహేష్, గుడిసె నాగరాజు, ఈశ్వర్, హనుమంతు, రవి, ప్రసాద్, దురుగన్న, అంజని, తిమ్మ, మల్లికార్జున, తిమ్మప్ప, లక్ష్మీ, ఈరమ్మ పాల్గొన్నారు.

## ఆదాని ఆస్తులు కాపాడేందుకే బిజెపి ప్రభుత్వం పని చేస్తోంది..!



**తుగ్గలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఆదాని ఆస్తులను కాపాడేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పని చేస్తోందని సిపిఐ మండల అధ్యక్షుడు సుల్తాన్ పేర్కొన్నారు. శుక్రవారం తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా వ్యతిరేకించడం జరిగిందన్నారు. ఆదాని ఆస్తులను కాపాడే విధంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని దేశంలో ఉన్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేవిధంగా లక్షకోట్లు ఉన్నటువంటి ఉపాధి హామీ పథకం పనికి రూ.35కోట్లకు తీసుకురావడం విచారకరమన్నారు. కేంద్రబడ్జెట్ ఉపాధి కూలీల కడుపుకొట్టే విధంగా ఉందన్నారు. కేంద్రప్రభుత్వం పెట్టుబడిదారుల కొమ్ము కాస్తుందని ధ్వజమెత్తారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ రంగస్వామికి వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో వెంకటేష్, పెండేకల్ పీరా, రాతన బాబా ఫకృద్దీన్, రాతన ఇబ్రహీం, శాఖ కార్యదర్శి వన్నూరు వలి, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న కుట్టుమిషన్లు పంపిణీ

**పత్తికొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నట్లు పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తిరనాళ్ల సందర్భంగా తేరుబాజర్‌లో సేవాదళ్ కార్యాలయం నందు ఈ నెల 10న సాయంత్రం జగనన్నకు తోడుగా అక్కచెల్లెమ్మలకు అండగా ఏర్పాటు చేసిన మహిళా సాధికారతలో భాగంగా ఉచిత కుట్టుశిక్షణ మరియు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పోచిమిరెడ్డి సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి 30మంది అక్కచెల్లెమ్మలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

## ఆదాని ఆస్తులను జప్తు చేయాలి

**పత్తికొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఆదాని ఆస్తులను జప్తు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనం నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేపట్టి స్టేట్‌బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఆదాని అక్రమ ఆస్తులను తక్షణమే జప్తు చేయాలని, ఏపికి ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కారుమంచి, తిమ్మయ్య, పెద్ద ఈరన్న, నెట్టికంటయ్య, గిడ్డయ్యగౌడ్, రవి, మాదన్న, నజీర్, మద్దిలేటి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## రామళ్లకోట పెద్దమసీద్ పెష్‌మామ్ ఖాసింబాష

### శివస్వాములకు అల్పాహారం ఏర్పాటుచేసిన ముస్లిం సోదరులు



**వెల్దుర్తి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామంలో ముస్లిం సోదరుడు పెద్దమసీజ్ పెష్‌మామ్ మిట్టమీది హఫీజ్ ఖాసింబాష అల్పాహారం ఏర్పాటు చేసి మనమంతా ఒక్కటే అని చాటాడు. ఈ సందర్భంగా ఖాసింబాష మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి ఉంటామన్నారు. దీంతో శివదీక్ష చేస్తున్న స్వాములకు అల్పాహారం ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**పాములపాడురూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భావిభారత పౌరులుగా ఎదగాలని హెడ్‌కానిస్టేబుల్ ఎర్రన్న విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఇస్కాల, లింగాల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడిచదివిస్తున్నారని వారిని కష్టాన్ని గౌరవించి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను పోలీసు సిబ్బంది కోరారు.

## శివనామస్మరణతో మార్మోగిన గజ్జహళ్లి

**హొళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామం శివనామస్మరణతో మార్మోగిపోయింది. శుక్రవారం శ్రీ పోతులింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతి పరమేశ్వరులకు పడిపూజ నిర్వహించి గ్రామంలో ఉన్న భక్తులకు, శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని శివస్వాములు ఏర్పాటు చేశారు. శ్రీ పరమేశ్వర స్వామి రథాన్ని మాలధా ఊరేగించారు. శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో శివలింగ స్వరూపాన్ని వాహనంలో ఒకరిపై ఒకరు భస్మం చల్లుకుంటూ అఘోర వేషాధారణలో శివనామస్మరాన్ని జపించారు.

## పెళ్లి వేడుకల్లో టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు

**తుగ్గలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో టిడిపి నాయకులు గుంత తిరుపాల్ కుమారుని వివాహ వేడుకలకు పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పెళ్లి వేడుకల్లో సర్పంచ్ ఓబులేష్, టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు, ఫోటో కృష్ణ, రవి, హోటల్ లక్ష్మణస్వామి, వెంకట్రాముడు, పగిడిరాయి, కొత్తూరు చక్రపాణి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో శివభక్తులకు అన్నదానం

**వెల్దుర్తి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** స్థానిక జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరసద్గురుసాయినాథఅయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో శివదీక్ష చేపట్టిన శివస్వాములకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మ అర్చకత్వమున ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డి, కమిటీ సభ్యులు చిరంజీవి, మధులతో కలిసి శివస్వాములకు కానుకలు సమర్పించారు.

## ఆదానీ ఆస్తులను జప్తు చేయాలి-సిపిఐ

**వెల్దుర్తి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త :** కేంద్రబడ్జెట్ కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయం, గౌతమ్ ఆదానీ అక్రమ ఆస్తులు, ఆర్థిక నేరాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిపై స్థానిక ఎస్బీఐ బ్యాంక్ ఎదుట సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ ఆధ్వర్యంలో సిపిఐ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీ యజమానులకు మేలు చేసేలా కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గిరి, డి.రాజు, రామాంజనేయులుఅనిల్, యల్లప్ప, చిలిపి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు జైలుశిక్ష జరిమాన

**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో అక్రమ మద్యం కోసం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపెట్టారు. కొంతమంది మద్యం సేవించి వాహనాలు నడిపి అనేక ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. జిల్లా పరిధిలో జరిగిన పలు సంఘటనలు దృష్టిలో వుంచుకొని వారిపై కేసులు నమోదుచేసి కోర్టులో సమర్పించారు. కోర్టు అదేశాల మేరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులు 8 మందికి జైలుశిక్ష విధించి ఇద్దరికి రూ.2 వేలు జరిమాన విదించినట్లు పోలీసులు తెలిపారు. భవిష్యత్తులో కూడ మద్యం సేవించి వాహనాలు నడిపి అనేక ప్రమాదాలు జరిగితే పరిస్థితి ఇలాగే ఉంటుందని పోలీసులు తెలిపారు.

## బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగను పురష్కారించుకొని బిజెపి యువమొర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జీవనజ్యోతి స్కూల్ వద్ద ఓపెన్ క్రికెట్ పోటీలను నంద్యాల జిల్లా నాయకులు గూడూరు రవికుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పోటీలో అందరు గెలుపు ఓటమిలను సమానంగా చూడాలని ప్రశాంత వాతావరణంలో 10 రోజుల పాటు జరుగుతాయని ఆయన తెలిపారు. విజేతలకు బైరెడ్డి శబరి బహుమతులు అందజేడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు శివారెడ్డి, కాటం నాగన్న, తరిగోపుల రమణ, వెంకటశివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే శిల్పా



**మహానంది, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో జరుగుతున్న ఓ వివాహానికి శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన వధువరులను అశీర్వదించారు. ఆయన వెంట మండల వైసీపీ నాయకులు బండి శ్రీనివాసులు, మహానంది వైసీపీ నాయకులు సుబ్బరామయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ విఆర్ఓ మృతి



**వగరూరు(మంత్రాలయం), ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన మాజీ విఆర్ఓ సయ్యద్ షా తాహిర్ ఖాద్రి(86) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పలువురు నాయకులు మాజీ విఆర్ఓ మృత దేహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. వీరిలో వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, అబ్దుల్, నరసన్న తదితర నాయకులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ రఫీ, నజీర్, మాభాషా పాల్గొన్నారు.

## ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది



**పగిడ్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ప్రతిభను మెరుగుపరుచుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందనీ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని జెడ్పీపాఠశాలలు, గురుకులం, కస్తూరిభా మోడల్‌స్కూల్స్‌లో పనిచేస్తున్న హెచ్‌ఎం, ప్రిన్సిపాల్స్ 1000 మందికి అన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి అడియో పంపగా 150మంది సిబీఎస్‌ఈ కి ఎంపికయ్యారన్నారు. నంద్యాల జిల్లా నుంచి అరు మంది మాత్రం ఎంపికకావడం జరిగిందన్నారు. ఎంపికైన వారికి ప్రతిష్ఠాత్మకైన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ విశ్వవిద్యాలయంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మేనేజ్మెంట్ లో ఐదు రోజులు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యావ్యవస్థలో న్యాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవడానికి భవిషత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణాకార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎన్నో విషయాలు సవివరంగా వివరించారన్నారు. తాను శిక్షణపొందుతున్న నేపథ్యంలో భారతదేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అవార్డు పురస్కారం రావడం సంతోషంగావుందనీ, అదేవిధంగా బాధ్యతను కూడా పెంచుతుందనీ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు.

## సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### :- ఎంపిడిఓ సుధాకర్ రాజు

**చిప్పగిరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎంపిడిఓ సుధాకర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేగులపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. ప్రతి ఉద్యోగి కూడా సమయపాలన పాటించాలని తమ విధులను అంకితభావంతో నిర్వహించాలన్నారు. సచివాలయాలను ప్రజా సంక్షేమం కోరి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సచివాలయ ఉద్యోగులు ప్రజాసేవలు చేయాలని సూచించారు. ప్రజాసేవలో ఏ ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. చెత్త సంపద కేంద్రం ద్వారా రైతులకు ఉపయోగపడే అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for supply of Planting Materials: **MANGO Approach grafted plants (Variety: Thothapuri)** from reputed, experienced and bonafide nurseries. Tender Document can be downloaded from website **https://indiaseeds.eproc.in from 12.02.2023, 11.30 hrs.** The Tender fee is Rs.5000.00 & EMD Rs.200000.00 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 21.02.2023 till 15.00 hrs and the date of opening technical bid is 21.02.2023 at 15.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg(Mango Saplings) / NSC-HYD/2022-23/
DATED: 10.02.2023

Regional Manager
National Seeds Corporation
Secunderabad

## పోలీసుల సంక్షేమమే లక్ష్యం



బదిలీ కొరకు ఎస్పీకి విన్నవించుకున్న పోలీసు సిబ్బంది

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పోలీసుల సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమమే లక్ష్యంగా ఉందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహించిన సమావేశంలో జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్ల విభాగాల్లో విధులు నిర్వహి స్తున్న 7 మంది మ్యూచువల్ బదిలీలు, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్టు బదిలీల కొరకు జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలు విన్న తగిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఎస్పీతో పాటు ఫయాజ్ బాషలున్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు


నిందితులు,మద్యంను చూపుతున్న సెబ్ సిఐ వెంకట్

**ఆలూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** ఎవరైనా కర్ణాటక అక్రమ మద్యం రవాణా చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఆలూరు సెబ్ సిఐ వెంకట్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఐపిఎస్ మరియు సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు ఆలూరు సెబ్ అధికారులు ఆలూరు పట్టణం నందు కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 864ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అలాగే మద్యం రవాణా చేస్తున్న టాటాఏసి(కెఏ 34ఏ6310)ని సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే మద్యం రవాణా చేస్తున్న కామినహాల్ గ్రామానికి చెందిన గన్నె రాజీవ్,నెట్టెప్ప,మొలగ వల్లి గ్రామానికి చెందిన కల్లు శ్రీనివాసులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజశేఖర్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు,సిసిలు సాయికుమార్, రాజు,చెన్నయ్యలు పాల్గొన్నారు.

## పబ్లిక్ బోరు ఆక్రమణదారుడిపై పోలీసులకు ఫిర్యాదు

### - వార్తా ప్రభావం

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పబ్లిక్ బోరు పూడ్చేసేయ్..కబ్జాచేసేయ్..! యధేచ్ఛగా హోటల్ నిర్వాహణ-పట్టించుకోని అధికారులు అనే శీర్షికన ఈనెల 9 వతేదిన వార్తా జాతీయ దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. తరిగోపుల గ్రామానికి చెందిన పబ్లిక్ బోరు ఆక్రమణ దారుడైన గొల్ల మద్దిలేటి పై సర్పంచ్ బోయ లక్ష్మమ్మ, కార్యదర్శి సరళలు శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బోరులో రాళ్ళు, సిమెంట్ కంకర వేసి పూడ్చి వేయడం జరిగింది. అక్కడ బోరు ఆనవాళ్ళు లేకుండా చేశారు. ఆక్రమణ దారునిపై అధికారులు ఫిర్యాదుతోనే సరిపుచ్చుతారనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పూడ్చిన బోరులో పూడిక తొలగించకుండా బోరుపై నామమాత్రంగా హ్యాండిల్ బిగించి అధికారులు చేతులు దులుపు కుంటారనే అనుమానాలు కూడా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఏదిఏమైనప్పటికి పూడ్చిన బోరు స్థానంలో ఆక్రమణదారుతో కొత్తబోరు వేయిస్తారా ? అధికారులు అతనిపై కేసు నమోదు చేయించి, బోరు వేసేందుకు అయ్యే వ్యయాన్ని రికవరీ చేస్తారా ? జిల్లా అధికారులకు రిజెండర్ సమర్పించి మండల స్థాయి అధికారులు చేతులు దులుపు కుంటారనేది వేచి చూడాల్సిందే.

## మహిళ ఆత్మహత్య

**మిడుతూరు, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** మండలంలోని రోళ్లపాడు గ్రామానికి చెందిన తులసమ్మ(40) అనే మహిళ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు కుటుంబ సమస్యల వల్ల గడ్డి మందు తాగి ఆత్మహత్య పాల్పడగా ఆమెను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిసింది. మృతురాలి అక్క గుర్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు.

## జెడ్పీహెచ్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈఓ



**గడివేముల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త ;** మండలంలోని కరిమద్దెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారంనాడు డీఈఓ అనురాధ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. తనిఖీలో భాగంగా మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థుల యొక్క పురోగతిని వెలికితీశారు. అలాగే వర్క్ బుక్‌లను పరిశీలించి కొన్ని ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. నాడు-నేడు పనుల యొక్క పురోగతిని కరిమద్దెల గ్రామ సచివాలయానికి వెళ్లి సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి చదివే విద్యార్థులతో కలిసి బాగా చదవాలని సూచించారు. పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**వెలుగోడు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపించడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని మండల తెదేపా నాయకులు అన్నారు. శుక్రవారం వెలుగోడులో తెదేపా నాయకులు ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.వారు మాట్లాడు తూ వైకాపా చేస్తున్న అరాచకపాలనను ప్రజలకు తెలియచేసేందుకు మాజి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపాగ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో తెదేపా నాయకులు కేదార్‌నాథ్‌రెడ్డి,రొడ్డ శంకర్‌రెడ్డి, నాగరాజు,సుంకిరెడ్డి, రంగయ్య, వెంకటేశ్వర్లు,సుబ్బారెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చెంచుల జీవన ప్రమాణాలు పెంపొందించడమే ప్రధాన ధ్యేయం - ఎస్సీ కమిషన్ చైర్మన్


చెంచుగూడెంకు వచ్చిన ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఘనస్వాగతం పలికిన గూడెం

**మహానంది, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** చెంచుల జీవన ప్రమాణాలు పెంపొదించడమే ప్రధాన ధ్యేయంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు అన్నారు. ముందుగా ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అలంకార మండపంలో వేదపండితుల అశీర్వవచనం, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. మహానంది సమీపంలోని చెంచులక్ష్మి గూడెంను ఎస్సీ కమిషన్ చైర్మన్ సందర్శించారు. గూడెంకు వచ్చిన ఆయనకు అదివాసులు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా చెంచుగూడెం నందలి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అదివాసిలతో కలిసి గిరిజన నృత్యాలతో సందడి చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ కమిషన్ నియమించిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా గిరిజన ప్రాంతాల్లో గిరిజన చెంచుగూడెంలలో పర్యటన చేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా రాజ్యాంగపరమైన హక్కులు ఎక్కడైనా ఉల్లంఘన జరిగినా, ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలు సక్రమంగా అమలుకాకపోయినా దానిని పరిరక్షించి అధికారులకు తగిన సూచనలు ఇవ్వడానికి రాష్ట్రవ్యాప్తంగా ఈవాల ఎస్సీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా గడిచిన నాలుగు సంవత్సరాల్లో నల్లమల అటవీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నాం. అక్కడున్న ప్రాథమిక విషయాలు తెలుసుకొని వాటి అమలు విషయంతో ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తున్నామని తెలిపారు. మహానంది పుణ్యక్షేత్ర సమీపంలో ఉన్న చెంచులక్ష్మి గూడెంలో సుమారు 200 కుటుంబాలు అతిపూరాతనమైన అంతరించి పోతున్న చెంచుజాతి అన్నారు. ఇప్పటికే ఈజాతి అంతరించిపోతున్న జాతుల్లో ఉందని అలాంటి జాతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికి ఉందన్నారు. ఈగూడెంలో మొత్తం పూరిగుడిసెలు ఉన్నాయని వారికి ఎలాంటి ప్రాథమిక సౌకర్యాలు, కరెంటు లేదు, రోడ్లులేవు ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఇక్కడ జీవనం గడుపుతున్నారన్నారు. ఇక్కడున్నచెంచుగూడెం ప్రజలు పలుసార్లు విజయవాడ కమిషన్ అఫీసు వచ్చివారి సమస్యలు తెలియజేయడం జరిగింది. అందుకే ఈరోజు చెంచుగూడెం సందర్శించడం జరిగిందన్నారు. భారతదేశంలో ఉన్న 11 కోట్ల మంది గిరిజనులు అడవుల్లో నివసిస్తున్నారని, మన రాష్ట్రంలో దాదాపు 32 లక్షల మంది ఎక్కువ శాతం అడవుల్లో నివసిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించడం బాధ్యత అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 4.26 లక్షల ఎకరాల భూమి గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహానంది చెంచుగూడెంలో సుమారు 80 ఎకరాల ఫారెస్టు భూమి ఆర్‌ఓఎఫ్‌ఆర్ 30 నుంచి 40 ఎకరాల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇంకా 40 ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఇంకా గూడెంలో భూములు లేనివారికి రెండు నెలల్లో అందరికి పట్టాలు ఇప్పించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రైబల్ సబ్ ప్లాన్ కింద గడిచిన 3 సంవత్సరాల్లో సుమారు రూ.15,740 కోట్లు ఖర్చుచేసిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉందన్నారు. భారతదేశంలో ఇంత పెద్ద మొత్తం ట్రైబల్ సబ్‌ప్లాన్ కోసం ఇంత బడ్జెట్ ఏ ప్రభుత్వం ఖర్చుచేయలేదన్నారు. గృహనిర్మాణాల కోసం సుమారు 90,700 కుటుంబాలకు రూ.2,470 కోట్లతో శరవేగంగా పనులు జరుగుతున్నారు. అందులో భాగంగా ప్రాథమిక సౌకర్యాల కల్పన, సమగ్ర గిరిజాణాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇందులో ఏమాత్రం సందేహం లేదన్నారు. ప్రధానంగా గిరిజనుల ఆర్థిక వ్యవస్థ బాగుపడాలి, గిరిజనుల యొక్క ఆరోగ్య వ్యవస్థ, గిరిజనుల యొక్క ఉద్యోగ వ్యవస్థ బాగుండాలి అన్నారు. వాటిని పరిపూర్ణంగా పర్యవేక్షించే బాధ్యత కమిషన్ తీసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, మురళీ, లిల్లి రామలక్ష్మి, మహానంది చెంచుగూడెం పెద్దలు శ్రీనివాసులు, సర్పంచ్ శిరీష, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పసి హృదయాన్ని పదిలంగా చుసుకుందాం

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పుట్టుకతో అనేక మంది చిన్నారుల నుండి జబ్బులతో జన్మిస్తున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ జబ్బులు రాకుండా ఎలా ఉండాలనే అంశంమీద ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండవ వారంలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు (సిహెచ్‌డి) అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. గుండె లోపాలు అనగానే అదేదో అరుదైన సమస్యనే చాల మంది భావిస్తుంటారు. నిజానికి ఇది పెద్ద సమస్య కాదని ప్రతిరోజు 1000 కాన్పుల్లో 10 శిశువులు అంటే 1 శాతం మంది మాత్రమే గుండెలోపాలతో పుడుతున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఏటా 20 వేల మంది పిల్లలకు పుట్టుకతోనే గుండెలోపాలు ఉండడం గమనార్హం. ఇటీవల కాలంలో వీటిపై అవగాహన పెరగడం సంతోషమని లోపాలను


గుండె సంబంధిత వివరాలు వెల్లడిస్తున్న డాక్టరు

తొలిదశలోను గుర్తించగలుగుతున్నామని పేర్కొన్నారు. దీనిపై ప్రతిఒక్కరు దృష్టిపెట్టడం ఎంతో అవసరమని గుండెలోపాలకు వీలైనంత త్వరగా చికిత్స చేస్తే మంచి ఫలితం కనిపిస్తుందని పేర్కొన్నారు.అటు సున్నితమైన గుండె నిర్మాణం సంక్లిష్టమైందని ముఖ్యంగా పిండం ఎదిగే సమయంలో గుండెలోపాలు తలెత్తుతాయని పోషకాల లోపాలతో పాటు మేనరిక వివాహాలు జన్యులోపాలు, పొగ, మద్యం తదితర కారణాలతో గుండెల్లో లోపాలు ఏర్పడవచ్చని తెలిపారు. గుండె లోపాల్లో 30శాతం సమస్యలను గొట్టం సహాయంతో చేసే శస్త్ర చికిత్సలతోనే సరిచేయవచ్చని ఎలాంటి మచ్చలు ఏర్పడవని దీంతో పిల్లలు త్వరగా కోలుకుంటారని తెలిపారు. గుండెల్లో రంధ్రాలను అంబ్రెల్లా పరికరాలతో సమర్థవంతంగా మూసివేయవచ్చని. జఠరిక రంధ్రాలను ప్రస్తుతం కోనార్‌ఎంఎఫ్ పరికరం సహాయంతో మూసివేయవచ్చన్నారు.

## పట్టభద్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రవర్తనా నియమావళి అనుసరించాలి

### -జిల్లాలో 641 క్లైమ్స్, అభ్యంతరాలు క్లియర్ చేయండి-జిల్లా కలెక్టరు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పట్టభద్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పక్కా ప్రణాళికను రూపొందించుకొని అన్ని ఏర్పాట్లు సిద్దంచేసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాలులో జేసి నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపధ్యంతో ఎన్నిక నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 641 క్లైమ్స్, అభ్యంతరాలు పరిశీలించి ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. డూప్లికేట్, అర్హతలేని వారు ఓటర్ల జాబితా నుంచి వెంటనే తొలగించాలన్నారు. ప్రతిమండలంలో ఎంసిసి టీమ్స్ ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి సిబ్బంది వివరాలు తెప్పించుకొని ఎన్నికల విధులు కేటాయించి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఖజానా శాఖ డిడి కలెక్టరేట్ ఏఓలను అదేశించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్నిమౌలిక వసతులను కల్పించాలన్నారు. స్ట్రాంగ్‌రూం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిస్సెప్షన్ కౌంటర్లు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సామాగ్రిని సిద్ధం చేసుకోవాలనిసూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి విడియోగ్రాఫర్ సూక్ష్మ పరిశీలకులను నియమిచాలన్నారు. గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో వుంచుకొని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల నోడల్ అధికారులు నిర్వహించాలని అదేశించారు. మండల తహాశీల్దార్‌లు, ఆర్డీఓలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం - ఈఓ



**బనగానపల్లె,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** ఈ నెల 17 నుండి 21 వరకు జరగనున్న యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేద్దామని ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, సి.ఐ.సుబ్బరాయుడు, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి కోరారు. శుక్రవారం యాగంటి దేవస్థానం ఆవరణంలోని యాగంటి కళ్యాణమండపంలో సి.ఐ.అధ్యక్షతన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై మండలంలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులచే కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతు దేవస్థానం ఆధ్వర ంలో స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం ప్రత్యేక టికెట్, లడ్డు కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాట్లు షామియానాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై రామిరెడ్డి, టంగుటూరు పి.హెచ్.సి.డాక్టర్.శివశంకరుడు, ఆర్టీసి డి.ఎం.రవికిషోర్, విధ్యుత్ రూరల్ ఏఇ గర్జన్న, పాలకమండలి సభ్యులు హోనుమయ్యా, పుల్లారెడ్డి, బసప్ప, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, రమేష్, ఆర్కియాలజీ శాఖ అశ్వన్‌కుమార్, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ క్షులు నూతననాగరాజు, ఆలయ అర్చకులు మహేష్, సహాయ పూజారులు సత్యనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సంధర్భంగా ప్రత్యేక బస్సులు

**ఆత్మకూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** మహాశిరాత్రి బ్రహ్మోత్సవాలు సంధర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆత్మకూరు డిపో నుండి 35 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లుగా డిపో మేనేజర్ తెలిపారు. ఈ సర్వీసులలో ఎటువంటి అదనపు రుసుం లేకుండా గత సంవత్సరం చార్జీలతోనే నడుపబడుతాయని తెలిపారు. కర్నూలు-శ్రీశైలం రూ.350లు, నందికొట్కూరు-శ్రీశైలం రూ.300లు,అత్మకూరు-శ్రీశైలం రూ..250లు, దోర్నాల-శ్రీశైలం రూ.130లు, భక్తులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఈ ఈ నెల 18,19 తేదీలలో ఆత్మకూరు నుండి రుద్రకోడూరు కి 15 బస్సులు, సంగమేశ్వరం, కొలనుభారతికి 5 బస్సులు నడుప బడుతాయని ఆయన తెలిపారు.

## షూటింగ్ రామ్ చరణ్ సందడి... అభిమానుల్లో ఆనందోత్సాహం...

**కర్నూలు క్రైమ్,ఫిబ్రవరి,10,ప్రభాతవార్త :-** కర్నూలు నగరంలో సినీ హీరో రామ్ చరణ్ సందడి చేశారు.వివరాలు శుక్రవారం నగరంలోని కొండా రెడ్డి బురుజు డవద్ద రామ్ చరణ నూతన చిత్రం షూటింగ్ చేస్తున్నారు.వె ంకటేశ్వర క్రియేషన్స్ పై దిల్ రాజు నిర్మాతగా శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నిర్మిస్తున్న సినిమా చిత్రీకరణను కొండా రెడ్డి బురుజు పై చిత్రీకరించారు.షూటింగ్ చూడటానికి పెద్ద ఎత్తున అభిమానులు కొండా రెడ్డి బురుజు వద్ద ఆనందోత్సాహం నెలకొంది.ఈ కిర్యక్రమంలో హీరో రామ్ చరణ్ తో పాటు మరో హీరో శ్రీకాంత్ రాజీవ్ కనకాల దిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మారెమ్మ దేవత అనుగ్రహము అందరికీ కలుగాలి - కాటసాని



**కోవెలకుంట్ల,ఫి బ్రవరి 10,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణ ప్రజలకు మారెమ్మదేవత అనుగ్రహము అందరికి కలుగాలని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి కోరుకున్నారు. కోవెలకుంట్ల పట్టణంలో శిథిలావస్థకు చేరుకున్న మారెమ్మ గుడి పుర:నిర్మాణము విరాళాలతో చేపట్టారు. అందులోబాగంగా గత మూడు రోజులుగా మారెమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు హోమం నిర్వహిస్తున్నారు చివరి రోజైన శుక్రవారము విగ్రహ ప్రతిష్ట కార్యక్రమముఉండటముతో యంయల్ఎ కాటసాని రామిరెడ్డి స్థానిక మార్కెట్ యాడు మాజీ మాజీ చైర్మన్ బివినాగార్జునరెడ్డి ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి ఎపి యన్‌జిఒ సంఘం మాజీ రాష్ట్ర ఉపాద్యక్షులు గువ్వలరామకృష్ణారెడ్డితో కలసి మారెమ్మ విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్నారు. ఈసందర్భముగా అయనకు అలయకమిటి సభ్యులు పూర:కుంభముతో స్వాగతము పలికారు. అనంతరము అయన పూజలో పాల్గొన్నా మారెమ్మకు దేవతకు పూజలు చేశారు అనంతరము కాటసానిని, నాగార్జునరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డిని శాలువలు కప్పి సన్మానించారు. ఈసందర్భముగా కాటసాని మాట్లాడుతూ ఇక్కడున్న ప్రజలందరికి మారెమ్మ దేవత అనుగ్రహము కలుగాలని కోరుకున్నారు.

## కోడుమూరులో బిజెపి జెండా ఎగురవేయాలి

### - కోడుమూరు నియోజకవర్గ కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్



**కర్నూలు రూరల్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** 2024ఎన్నికల్లో కోడుమూరులో బిజెపి జెండా ఎగురవేయాలని కోడుమూరు నియోజకవర్గ కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్,రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి గీతమాధురిలు అన్నారు. శుక్రవారం కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు రూరల్ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బెస్త ఈరన్న,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలంగి నరసింహవర్మ,కోడుమూరు నియోజకవర్గ కన్వినర్ మీసాల ప్రేమ్‌కుమార్,రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి గీతమాధురిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గెలిచే విధంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండ పనిచేయాలన్నారు. బిజెపి గెలుపుకు అందరు కలిసికట్టుగా పోరాడాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కార్యచరణను ఈ సమావేశంలో ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం కర్నూలు మండల ప్రధాన కార్యదర్శి సద్దల మధుకిషోర్ మాట్లాడుతూ బిజెపితోనే దేశ,రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కోడుమూరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు పని చేయాలన్నారు. మండలంలో అన్ని మోర్చ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు చాలా బాగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్,హుసేన్,కర్నూలు మండలంలోని వివిధ మోర్చల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## మారెమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్టలో పూజలు చేసిన బిసి ఇందిరమ్మ

**కోవెలకుంట్ల,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలో విరారాలాలో పుర:నిర్మాణము చేపట్టిన మారెమ్మ గుడి విగ్రహ ప్రతిష్టలో బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి ఇందిరమ్మ పూజలు చేశారు. పట్టణంలో గత మూడు రోజులుగా మారెమ్మ గుడిలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు అంగాంగ వైభవముగా నిర్వహిస్తున్నారు.అందులో చివరి రోజున అంటే శుక్రవారము బనగానపల్లె మాజీ యంయల్ఎ బిసి ఇందిరమ్మ పాల్గొన్నారు. అక్కడ ఏర్పాట్లు చేసిన హోమంలో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డితో కలిసి హోమంలో పాల్గొన్నారు. అలాగు గుడిలో దేవ పండిలు అమెను అవీర్వదించారు. ఈకార్యక్రమంలో గడ్డంఅమరనాద్‌రెడ్డి పెనుగొండ రాజశేఖరు, కట్టుబడి కూలాయిభాష, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మార్ట్‌ను ఏర్పాటు చేసుకోవాలి - డిఆర్‌డిఏ పిడి



**వెల్దుర్తి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** మహిళ మార్ట్‌ను ఏర్పాటు చేసుకోవాలని డిఆర్‌డిఏ-వైకెపి పిడి వెంకటసుబ్బయ్య అన్నారు.స్థానిక వైకెపి కార్యాలయంలో శుక్రవారం ఆయన మండల మహిళ సమాఖ్య సభ్యులు,గ్రామసమాఖ్య సభ్యులతో,విఓఏలతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళమార్ట్‌ను స్థాపించడానికి కావలసిన మౌలికవసతులు,మార్ట్‌ను నిర్వహించటానికి కమిటీని త్వరగా ఏర్పాటుచేసుకోవాలని సమాఖ్య మహిళ సభ్యులకు దిశనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి వైకెపి ఏపిఎం చంద్రశేఖర్,సిసిలు,మండల మహిళ సమాఖ్య ఓబీలు,గ్రామ సమాఖ్య ఓబీలు,విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## 29 వాహనాలు వేలం - రూ.7.36 లక్షలు వసూలు



**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలో మద్యం కేసులో పట్టుబడిన వాహనాలను శుక్రవారం వేలం పాటలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు నంద్యాల సబ్‌డివిజన్‌కు సంబంధించి 29 మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను సంబంధిత అధికారుల అనుమతితో అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో వాహనాలు వేలం వేశారు. 29 వాహనాలకు సంబంధించి 56 మంది వేలంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈవేలం పాటలో బైకులు, కార్లు, ఆటోలు వేలం వేయగా రూ.7,35,814లు రావడం జరిగిందన్నారు. వేలం పాటలను నిష్పక్షపాతంగా నిర్వహించామని అధికసంఖ్యలో వేలం పాటల్లో పాల్గొండం విశేషం అన్నారు. కార్యక్రమంలో త్రీటౌన్ సిఐ నరసింహులు, సెబ్ సిఐ, ఎస్ఐలు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుదుకాణంలో నాటు బాంబు పేలి 5 మందికి తీవ్రగాయాలు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో శుక్రవారం కల్లు దుకాణంలో నాటుబాబు పేలి 5 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. కల్లుదుకాణంలో గుడిసెకు ఒక మూలలో చిన్నకుండ తగలడం వల్ల నాటుబాంబు పేలిందన్నారు. అక్కడ కల్లు తాగుతున్న ఆలమూరు గ్రామానికి చెందిన బోయిన యల్లయ్య, పెట్నికోట పుశేన్‌బాష, దుకాణదారుడు పడకండ్ల పుల్లయ్య, యాదవాడకు చెందిన మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాటుబాబు పేలిందన్న సమాచారం అందుకున్న శిరివెళ్ల సిఐ చంద్రబాబు నాయుడు, రుద్రవరం ఎస్ఐ నిరంజన్‌రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారు తెలిపిన వివరాల మేరకు ఆలమూరు గ్రామంలో ఉన్న కల్లు దుకాణంలో వ్యక్తులు కల్లుతాగడానికి వచ్చారని గుర్తుతెలియని వ్యక్తులు ఒకరు పందుల వేటకు వాడుతున్న నాటుబాంబు సంబంధించిన గుండ ఆ దుకాణంలో మరిచిపోయారని పొరపాటున గుడిసెకు మూలలో ఉన్న చిన్న కుండ తగలడంతో నాటుబాంబు పేలిందన్నారు.ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఏవరికి ఎలాంటి ప్రమాదం లేదని కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనుమానస్పదంగా యువకుడు మృతి

**హొళగుంద,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సమ్మతగేరి గ్రామంలో అనుమానస్పదంగా యువకుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం నాగులవరం గ్రామానికి చెందిన రాఘునాథ్‌రెడ్డి(20)అనే యువకుడు ఎల్‌ఎల్‌సి కెనాల్ కాంట్రాక్టర్ శేషిరెడ్డి వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం 2ట్రాక్టర్ల కంకర ఎవరో ఎత్తుకెళ్లారని దానికి రఘునాథ్‌రెడ్డి బాధ్యుడని కాంట్రాక్టర్ శేషిరెడ్డి కాళ్లతో,చేతులతో కొట్టడం జరిగింది. రఘునాథ్‌రెడ్డి చికిత్స నిమిత్తం గురువారం రాత్రి ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. అయితే రఘునాథ్‌రెడ్డి కాంట్రాక్టర్ కొట్టడం వల్ల చనిపోయాడా..లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా..అనేది పోస్టుమార్టం ఆధారంగా విచారణ జరుపుతామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు.

## మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు

### - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** ప్రతిపక్షాల మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని రామళ్లకోట గ్రామంలో వైకాపా నాయకులు రామస్వామి నూతన గృహాన్ని ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన శిశువు నుంచి మరణించే వృద్దుల వరకు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమపథకాలను జగనన్న ప్రభుత్వంలో అందుతున్నాయన్నారు.అనంతరం ఎమ్మెల్యేను రామస్వామి దంపతులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,గ్రామసర్పంచ్ పి.నిర్మల,నాయకులు రామస్వామి,మాధవస్వామి,మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి,క్రిష్ణారెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి,రామయ్య,బిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**చిప్పగిరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో 100కు 100శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థినీలకు విద్యాభోదన చేస్తున్నామని కస్తూరిబా బాలికల పాఠశాల ప్రిన్సిపల్ షబానా అన్నారు. శుక్రవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిప్పగిరిలో కస్తూరిబా బాలికల పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాభోదన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన భోజనం వడ్డించే విధంగా మెనూ ప్రకారం తయారు చేస్తున్నట్లు, వంటకాలను ఎప్పటికప్పుడు పరిశీలించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాలో తమ ఉనికి నిచాటుకుంటున్నామని,క్లర్కునాగలక్ష్మి,ఉపాధ్యాయురాలు తదితరులున్నారు.

